# ఈ వారం కథ

# కొత్త తరం

**— నీలి**

సర్దిపెట్టిన స్కూలు బ్యాగూ, కారియర్‌తోవున్న బుట్టా ఒంటి చేత్తో పట్టుకుని మరో చేత్తో హడా వుడిగా పైట సర్దుకుంటూ హాలులో అడుగుపెట్టిన వసంతా...

"టైం కాలేదూ బయలుదేరండి మరి" అంటూ. పడక్కుర్చీలోంచే లోపలికి తొంగిచూసిన సత్యంగారూ లోపలి దృశ్యానికి చకితురాలయ్యారు.

కొత్తగా వేసుకున్న స్కూలు డ్రెస్‌ని అన్నివైపులా తిప్పి చూసుకుంటూ బుట్ట తిరుగుతుందా లేదా అని గిర్రున తిరిగి పరీక్షించుకుంటోంది మున్నా.

ప్రభాకరం కుర్చీలో కూచుని పాపతో చెప్తున్నాడు. "మీరెవరని ఎవరన్నా అడిగితే మాలోళ్ళం అని చెప్పాలి. ఏదీ చెప్ప, 'మేం మాలోళ్ళం' అని".

గిర్రున తిరుగుతూనే తండ్రి చెప్పినట్లుగా "మేం మాలోళ్ళం" అంటోంది మున్నా. మళ్ళీ మళ్ళీ అదే మాట చెప్పిస్తున్నాడు ప్రభాకరం కూతురితో.

మధ్య మధ్య గెంతుతూ గిర్రున తిరుగుతూ తండ్రి చెప్పమన్నట్టు చెప్తున్న మున్నాకు అదంతా ఆటల్లే వుంది. తండ్రి చెప్తున్నదేమిటో తను అప్పచెప్తున్న దేమిటో అర్థమయే వయసు కాదు మున్నాది. క్రెష్‌కి వెళ్తున్న మున్నాకి నాలుగేళ్ళు నిండాయని స్కూల్లో జాయిన్ చేశారు. క్రెష్‌కి వెళ్తున్నప్పుడు బాగ్‌లో అమ్మ కారియర్‌తోపాటు బొమ్మలు పెట్టేది. ఇప్పుడు కొత్త బాగ్‌లో అమ్మ బొమ్మలకు బదులు కొత్త పుస్తకాలు పెట్టింది.

బొమ్మలు కావాలని పేచీ పెట్టిన మున్నాకి పుస్త కాల్లో బొమ్మలు చూపించి, కొత్త పుస్తకాల వాసన చూపించి, అట్టల మీద అందమైన స్టిక్కర్లు వేసి ఓపిగ్గా చెప్పి మెప్పించి మరీ సర్దిపెట్టింది వసంత.

గిర్రున తిరుగుతూనే పరిగెత్తుకుని వెళ్ళి తల్లి చేతిలో బాగ్ తెచ్చుకుని నిన్నా మొన్న నేర్చుకున్న పద్ధతిలో తగిలించుకుని అటూ ఇటూ నడుస్తోంది మున్నా. క్రెష్ కంటే ఎక్కువ మంది పిల్లలుంటారనీ, ఒక్క ఆంటీ బదులు చాలా మంది టీచర్లుంటారనీ, కొత్త కొత్త ఆటలూ పాటలూ వుంటాయనీ తల్లీ తండ్రీ తాతయ్యా చెప్పగా విని బడి అనుభవం కోసం తహతహ లాడుతోంది మున్నా.

వంగి బూటు లేసులు ముడి వేసుకుంటున్న ప్రభా కరం మొహంలో ఏముందో అర్థం కావటం లేదు వసంతకు. "మున్నా. అర్థమయింది కదా? ఎవరడి గినా అదే చెప్పాలి. ఖచ్చితంగా చెప్పాలి. గుండెమీద చెయ్యేసుకుని మరీ చెప్పాలి సరేనా..." ప్రభాకరం గొంతులో ఉద్వేగం ధ్వనిస్తోంది.

ఆగలేకపోయింది వసంత. "చిన్న పిల్లకు దానికేం తెలుసని అవన్నీ చెప్పడం" అంది.

"చిన్నపిల్ల కనుకే ఇంకా ఏమీ తెలియదు కనుకే ఇప్పుడే చెప్పాలి" కుర్చీలోంచి లేస్తూ అన్నాడు ప్రభా కరం.

గుమ్మంవైపు నడవబోయిన ప్రభాకరం చూపుల్లో తండ్రి చూపులు కలుసుకున్నాయి. సత్యంగారికి బ్యాంక్ ఆఫీసరైన కొడుకు స్థానంలో ఏడేళ్ళ పసి ప్రభాకరం మెదిలాడొక క్షణం. చప్పున కదిలి ముందుకొచ్చి మున్నాను ఎత్తుకుని రెండు బుగ్గల మీదా ముద్దాడి "పదండి మరి" అంటూ బయటకు దారితీశారు.

స్కూటర్ మీద తల్లీ తండ్రీ మధ్యలో కూచుని వెళ్తున్న మున్నాను చూస్తున్న సత్యంగారికి ప్రభాకరం స్కూల్లో జాయినయిన రోజు గుర్తొచ్చింది.

సత్యంగారు అప్పటికే డిప్యూటీ తహసిల్దారు. ఇంటి ముందెప్పుడూ జీపూ, హంగామా వుండేది. ప్రభాకరా నికి ఏడేళ్ళు వచ్చేవరకూ ఇంటి పక్కనున్న ట్యూషన్ మాస్టారి దగ్గరే చదువు. చిన్నప్పుడే బళ్ళో వేస్తే ఎక్కడ బెంగటిల్లి పోతాడో అని, తెలిసిన మాస్టారిని పక్కిం టికి పంపేవారు. ఏడేళ్ళకయినా బడిలో వెయ్యక తప్పదు కనుక స్కూలుకి తీసికెళ్ళి పరీక్ష రాయిస్తే మూడో తరగతికి అర్హుడని తేలింది. ఆ రోజు అడ్మిషన్ ఫారం నింపుతున్నపుడు ప్రభాకరం కూడా తండ్రి కుర్చీ పక్కనే నించుని స్కూలు అసిస్టెంటు అడుగుతున్న ప్రశ్నలూ, తండ్రి సమాధానాలూ శ్రద్ధగా వింటున్నాడు.

పేరు, తండ్రి పేరు, జన్మస్థలం, కులం...ఇలా సాగుతున్నాయి ప్రశ్నలు.

కులం అన్న ప్రశ్నకు తండ్రి చెప్పిన జవాబు విని ఒక్కసారి ఛీత్కరించాడు ప్రభాకరం.

"ఛీ! మనం మాలోళ్ళం కాదు. బ్రాహ్మలం" అన్నాడు.

సత్యం తెల్లబోయాడు. "కాదు నాన్నా. మనది మాలకులమే. అయినా ఏ కులమయితే ఏం. మనుషు లంతా ఒకటే' అన్నాడు కొడుకుతో అనునయంగా.

"అన్నీ ఒకటే అయితే మనం మాల ఎందుకవడం? బ్రాహ్మలమే అవుదాం" ప్రభాకరం లాజిక్కి స్కూలు అసిస్టెంటు కూడా తెల్లబోయి చూస్తున్నాడు.

"అట్లా కుదరదు బాబూ" నిస్సహాయంగా అన్నారు సత్యంగారు.

"ఎందుకు కుదరదు? మనం మాంసం తినం. పూజలు చేస్తాం. అయినా మాలోళ్ళు గుడిసెల్లో వుంటారు కదా. మనమేమో డాబాలో వుంటున్నాం. మనం మాలోళ్ళం కాదు బ్రాహ్మలమే"

ఉక్రోషం తన్నుకొస్తుంటే కాళ్ళు నేలకేసి తప తప కొడుతూ ఏడుస్తున్నాడు ప్రభాకరం.

మిషనరీల కారణంగా చదువుకునే అవకాశం కలి గినా కాలేజీకి వెళ్ళే రోజుల్లో స్వాతంత్ర్య పోరాటం, గాంధీ, అంబేద్కర్‌ల సిద్ధాంతాలు చాలా ప్రభావితం చేశాయి సత్యంగార్ని. మాంసం తినకపోవడంతో ప్రారంభించి చాలా నియమంగా వుండేవారాయన.




సత్యంగారు మంచి ప్రభుత్వ ఉద్యోగంలో వుండ టంతో ఆయన కుటుంబానికి మామూలు మర్యాదలే లభించేవి. కనీసం చిన్న ప్రభాకరానికి తెలిసి నంత వరకూ. అయితే మాలవాళ్ళంటే గుడిసెల్లో వుంటారనీ, వాళ్ళనందరూ తక్కువగా చులక నగా చూస్తారన్నంతవరకూ తెలుసు ప్రభాకరానికి. అట్లానే బ్రాహ్మలనంతా చాలా గౌరవంగా చూస్తారనీ తెలుసు. తండ్రి హోదా, దానివల్ల లభించే గౌరవంతో తమను మిగిలినవారు చూసే పద్ధతినిబట్టి ప్రభా కరం తాము కూడా బ్రాహ్మలమే అనుకునేవా నిజానికి అంతకంటే కులం గురించి ఇంకా ముం కుపోయి అర్థం చేసుకునే వయసూ, అనుభవమ రెండూ లేవు అప్పటికి ప్రభాకరానికి.


స్కూల్లో ఆ రోజు ప్రభాకరానికి నచ్చ చెప్ప సత్యంగారివల్ల కాలేదు. ఇంటికొచ్చాక కూడా ఏడుస పడుకున్నాడు ప్రభాకరం. తర్వాత కాలంలో వాటు పడ్డప్పటికీ ఆ సంఘటన మాత్రం ప్రభాక లేత మనసుమీద మాయని గాయాన్నే చేసింది.

"ప్లీజ్ నాన్నా, మనం బ్రాహ్మలుగా వుందాం అంటూ అమాయకంగా బతిమిలాడిన ఆ పసిబి పెద్దవాడయి బిడ్డ తండ్రయి "మనం మాలోళ్ళమే అది మారేది కాదు. సిగ్గుపడవలసిన విషయము కాదు" అని బిడ్డకు అస్తిత్వాన్ని బోధించడం చూ సత్యంగారికి తమ తరంలో లోపించినదేదో కొత్త రంలో ఊపిరి పోసుకోవటం కనిపించింది.

(అనూకోసం)

## క్రూరమయిన ఆట






బ్రిటన్‌లో 'గ్రేట్ ఆల్ట్‌కార్' గ్రామంలో ఏటా మార్చిలో 'వాటర్‌లూకప్' కోసం చెవులపిల్లిని కుక్క వేటాడే ఆట జరుగు తుంది. ఇది దాదాపు మన కోడిపందాల ఆటలాంటిది. మూడు రోజులపాటు జరిగే ఈ ఆటను చూడటానికి పదివేల మంది వస్తారు. కుందేలుని వదిలి, అది ఎనభై గజాల దూరంవెళ్ళగానే దాన్ని వేటాడటా నికి రెండు కుక్కలని వదులుతారు. ఆ రెంటిలో ఏది ఆ కుందేలుని చంపితే అది గెలిచినట్లు. "అడవిలో నక్క కుందేలుని వేటాడితే అది ప్రకృతి. కాని మనుషుల ఆనందంకోసం ఇలాంటి హింసని ప్రదర్శిం చడం వికృతి." అని దీన్ని రద్దు చేయమనే ప్రదర్శకులు ఏటా అక్కడికి వస్తూంటారు.

— డి.పద్మజ.